01ATP10F_01ATP10F.qxd 10-11-2023 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 11 నవంబర్ 2023 పేజీలు : 04

# అనంత వైద్య కళాశాలకు దేశంలో ప్రథమ స్థానం

**- రక్షణ శాఖకు విరాళాల సేకరణలో గుర్తింపు**

ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిరెడ్డిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మాణిక్యరావు

అనంతపురం, నవంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి

భారత రక్షణ మంత్రిత్వ శాఖకు విరాళాల సేకరణలో అనంత వైద్య కళాశాల దేశంలోని అన్ని కళాశాలల కంటే ఎక్కువ మొత్తాన్ని సుమారు 2022 సంవత్సరంలో 2.35లక్షల రూపాయలు పంపించి ప్రథమ స్థానాన్ని పొందింది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాణిక్యరావు మాట్లాడుతూ అనంత వవైద్యకళాశాల పూర్వప్రిన్సిపాల్ ఆచార్య డాక్టరు మైరెడ్డి నీరజ ఆధ్వర్యంలో గత సంవత్సరంలో నవంబరు 19 నుంచి 25వ తేదీ వరకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు కృషితో కళాశాలలోని అందరూ ఉపాధ్యాయులు, మెడికోలు, పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు, అనంత సర్వజన ఆస్పత్రి నర్సులు, వివిధ పారామెడికల్ కళాశాల విద్యార్థులు విరాళాలు అందించారని అన్నారు. ఆనిధిని భారత రక్షణశాఖ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న స్వయం ప్రతిపత్తి సంస్థ నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోనికి పంపించామని అన్నారు. ఈ విరాళాలలో అనంత మెడికల్ కళాశాల ప్రథమ స్థానంలో ఉందన్నారు. విరాళాలు అందించిన దాతలకు, కృషిచేసిన ఎన్ఎస్ ఎస్ వైద్య విద్యార్థులను, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టరు ఆదిరెడ్డి పరదేశినాయుడును ప్రిన్సిపాల్ అభినందించారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా గొంతు నొక్కుతారా

**- నినదించిన మీడియా - పాలకుల తీరును నిరశిస్తూ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విలేఖరులు**

మడకశిర టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రపంచానికే తలమానికంగా నిలిచిన భారతదేశంలో అందులోను ఆంధ్ర రాష్ట్రంలో రాజ్యాంగం అమలులో నాలుగో స్తంబంగా ఉంటున్న మీడియా రంగంపై గొంతు నులిపే యత్నాలు ముమ్మరం అయ్యాయని స్థానిక మీడియా ప్రతినిధులు ఆరోపించారు. అన్యాయం జరిగింది నాకు, న్యాయం చేయండంటూ ఓ బాధిత మహిళా విలేకరులతో గోడు వెళ్లబోసుకుంటే నైతిక బాధ్యతతో ఆ మహిళ వ్యథను కథంగా మార్చి పత్రికల్లో ప్రచురించి, వీక్షణా మాధ్యమంలో (టివి) ప్రచురించిన వైనాన్ని జీర్ణించుకోని పాలకులు ఏకంగా పోలీసు వ్యవస్థను పావుగా వాడుకుని కేసుల పేరుతో వేదింపులు, బెదిరింపులకు పాల్పడటాన్ని నియోజక కేంద్రంలోని విలేకరులు నిరసిస్తూ శుక్రవారం స్టేషన్ మెట్లెక్కి ఆత్మ రక్షణ కల్పించాలంటూ ఎస్ఐ సాకే లో కేష్‌కు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా గడిచిన రెండు రోజుల నుంచి స్థానిక ఎమ్మెల్యే మోపురం గుండ్లు తిప్పేస్వామి పట్టణంలోని తన నివాసంలో కొంత మంది విలేకరులతో సమావేశం నిర్వహించి వార్తలు రాసిన విలేకరులు, టీవీ ప్రసార మాధ్యమాల్లో ప్రచురించిన విలేకరులపై ఎక్కడికక్కడ అడ్డుకోవాలని తన అనీయులకు సూచనలు ఇవ్వడం ప్రేరేపించడాన్ని తక్కిన విలేకరులు ప్రతిఘటిస్తూ స్టేషన్‌కు ఆశ్రయించారు. ఇదే బాటలోనే నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఉంటున్న పాలక నేతలు సైతం శాసనసభ్యుడు మాట తీరును ఏకీభవిస్తూ విలేకరులపై విమర్శలు గుప్పించడాన్ని తీవ్రంగా తప్పుపడుతూ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ.. నియోకవర్గ పరిధిలోని మండలం రావుడి గ్రామంలో గ్రామ వాలెంటీర్‌గా వేద విధులు నిర్వరిస్తూ వస్తుందన్నారు. ఈమెకు అదే మండలంలో ఉంటున్న ఎంపిపి భర్త కామరాజు, ఎంపిటిసి నింగమ్మ భర్త బసవరాజులకు గత కొంతకాలంగా వివిధ కారణాలతో అంతర్గత విబేదాలు ఉంటూ వచ్చాయన్నారు. ఈ విభేదాలు కాస్త ముదిరి పాకనపడి ఒకరిపై ఒకరు స్టేషన్‌లో ఫిరార్యదులు సైతం చేసుకున్నారన్నారు. అయితే ఈ విషయంలో పోలీసులు అత్యుత్సాహంతో మహిళా వాలెంటీర్ వాదనను పక్కన పెట్టి పాలకుల వైపే మొగ్గు చూపి

పత్రికా స్వేచ్ఛకు కాపాడాలంటూ వినతిని ఎస్ఐ లోకేష్‌కు అందిస్తున్న విలేకరులు

ఏకపక్షంగా మహిళ వాలెంటీరు, ఆమె తల్లితోపాటు మరో ఇద్దరు కుటుంబ వివిధ కేసులను నమోదు చేసి విచారణ పేరుతో మడకశిర సర్కిల్‌కు తరలించారు. ఈ సందర్భంలో అటుగా వెళ్తున్న విలేకరులు విలేకరులతో ఆ మహిళా వాలెంటీర్ గోడును వెల్లబోసుకుంది. తనకు జరిగిన అన్యాయానికి న్యాయం చేకూర్చాలని ప్రాధేయపడింది. దీంతో విలేకరులు వృత్తి ధర్మంలో భాగంగా మానవీయతతో వేథను పత్రికల్లోనూ టీవీ ప్రసార మాధ్యమాల్లోనూ ప్రచురించడం విధితమే అయితే నిబద్ధతతో విలేకరులు తమ పాత్ర పోషించడానికి తప్పు పట్టిన పాలకులు ఏకంగా కలం పైనే కత్తి పెట్టి రీతిలో వ్యవహరిస్తూ పత్రికా గోప్టిలో రెచ్చిపోతూ పరోక్షంగా పోలీసులను ఉసిగొల్పి రాజ్యాంగ వ్యవస్థలో నాలుగో స్తంభంగా ఉ ంటున్న మీడియా వ్యవస్థపైనే కేసులను నమోదు చేసేందుకు సంసిద్ధులయ్యారని బాధిత వార్త విలేకరి రామాంజినేయులు, ప్రైమ్ నమ్ టీవీ ఛానల్ ప్రసాద మాధ్యమం విలేకరి లక్ష్మితిలపై పోలీస్ వ్యవస్థను అడ్డంగాపెట్టుకుని చరవాణి ద్వారా పోలీసులతో బెదిరింపులకు పాల్పడటంతోపాటు కేసులను నమోదు చేయడానికి స్థానిక విలేకరులు తూర్పారబట్టారు. ఇంతటితో ఆగకుండా పాలకులు మరోపక్క గడిచిన రెండు రోజుల న ఉంచి ఈ విలేకరుల నివాసం వద్దకు కిరాయి గూండాలను పంపిస్తూ వారి కుటుంబ సభ్యులందరినీ భయభ్రాంతులకు గురి చేస్తూ రావడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా పోలీసులు పాలకుల మాటలకు బసవన్నలా తల ఊపకుండా పత్రికా స్వేచ్ఛను కాపాడుతూ విలేకరులకు అండగా నిలిచి న్యాయ వ్యవస్థకు నా య్యం చేకూర్చాలని స్థానిక విలేకరులు విశ్వనాథ్‌రెడ్డి, వినోద్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, రాజు, నాగరాజు, హరీష్, నాగేష్, నరసింహమూర్తి, రామాంజినేయులు, నాగరాజు, హనుమంతు తదితరులు సంఘటితంగా స్టేషన్‌కు తరలి వెళ్లి ఎస్సై సాకే లోకేష్‌తో వివరిస్తూ సామరస్యంగా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జరిలం కాకుండా చూడడంతోపాటు స్థానిక విలేకరులకు భద్రత కల్పించాలని పేర్కొన్నారు.

# గ్రామాల్లో టిడిపి చేసిన పనులు తప్ప అభివృద్ధి ఎక్కడ కనిపించలేదు

**- దౌర్జన్యాలు బెదిరింపులు వైసీపీతోనే మొదలయ్యాయి**

**- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత**

భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలో నుంచి దిగిపోయిన రోజు ఎక్కడ అభివృద్ధి ఆ గిఉందో ఇప్పుడు కూడా అక్కడే ఉందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో రెండవ రోజు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా కాలనీలో సమస్యలు తెలుసుకుంటూ సునీత ముందుకు సాగారు. టిడిపి ఇటీవల ప్రకటించిన మినీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ వారికి అందులో ఉన్న పథకాల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. ఏ ఇంట్లో ఎంత మంది లబ్దిదారులు ఉన్నారు. వారికి కలిగే లబ్ది ఎంత అన్నది లెక్కలతో సహా వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఆర్థిక సాయం, ఇంట్లో ఎంతమంది ఉన్నా అమ్మకు వందనం కార్యక్రమం, ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రతి ఏటా ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు వంటి పథకాలు అందుతాయన్నారు. నిరుద్యోగులకు 3వేల రూపాయలు భృతితోపాటు ఉద్యోగాల కల్పనపై కచ్చితంగా గ్యారెంటీ ఇస్తున్నట్లు ప్రకటించారు. రైతులకు ప్రతి ఏటా పెట్టుబడి సాయం కింద 20వేలు సహాయం అందిస్తున్నామన్నారు. కాలనీలలో ప్రజలు సునీత దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేరుస్తుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు దండు ఓబులేసు, మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, మాదం సూర్యనారాయణరెడ్డి, గేటు కిష్ట, కోళ్ల సూరి, మాజీ ఎంపిపి అమరేంద్ర, మాజీ కన్వీనరన్ రామకృష్ణారెడ్డి, అమరేందర్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శోభాయమానం..శ్రీహనుమాన్ ఏకశిల విగ్రహం

**- మేళాపురంలో సుందరమైన ఉద్యానవనం**

రూపు దిద్దుకున్న విగ్రహం వద్ద ప్రతినిధులు ,విగ్రహం ఏర్పాటు కానున్న బేస్‌మట్టం

ప్రభాతవార్త పురం, నవంబర్ 10

అద్భుతం.. ఆమోఘం.. కలియుగ చిరంజీవి శ్రీమేళా పురం ఆంజనేయస్వామి ఏకశిలా విగ్రహం సుందర మయంగా రూపుదిద్దుకుంది. హిందూ పురం పరిసర ప్రాంతా ల్లోనే మొట్టమొదటిసారిగా 27 అడుగుల (బేస్‌మట్టం నుండి ఎత్తు 33 అడుగులు) ఏకశిల అతిభారీ హనుమాన్ విగ్రహం ఏర్పా టు చేయనుండడం ఒక అద్భుతమైన విశేషంగా చెప్పవచ్చు. హిందూ పురంలోని మేళా పురం శ్రీఆంజనేయస్వామి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో చి త్తూరు జిల్లా కుప్పం ప్రాంతంలో నాణ్యతకు ప్రసిద్ధి చెందిన కొండల్లో నుండి దాదాపు 17 లక్షల రూపాయల వ్యయంతో ఏకశిలను ఈ ఏడాది ఫిబ్రవరి 10వతేదీన ఇక్కడికి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. హిందూ ధార్మిక సం స్థలు, ప్రజలు పెద్దసంఖ్యలో ఆ రోజు తరలివచ్చి పూజలు నిర్వహించి మంగళవాయి ద్యాలతో ఘన స్వాగతం పలికారు. కాగా పట్టణంలోని దండు రోడ్డు శ్రీబైలాంజ నేయ స్వామి ఆలయం వెనుక భాగాన వున్న మేళాపురం శ్రీఆంజనేయస్వామి దేవ స్థానం చెందిన 3.69 ఎకరాల మాన్యం భూమిలో విగ్రహాన్ని నెలకొల్పు తు న్నారు. కుప్పం ప్రాంతానికి చెందిన ప్రముఖ శిల్పకళాకారులకు 12 లక్షల వ్యయంతో కాం ట్రాక్ట్ చేయగా వారు తమ నైపుణ్యానికి పదును పెట్టి ఏకశి లను సుందరమైన హనుమాన్ విగ్రహంగా మలిచారు. దాదాపు 90 శాతం విగ్రహం నిర్మాణ పనులు పూర్త య్యాయి. వచ్చే ఏడాది మాఘమాసంలో ఫిబ్రవరిలో భారీ ఎత్తున విగ్రహప్ర ్తిష్టాపన మహోత్సవాలు నిర్వహించేందుకు ట్రస్ట్ ప్రతి నిధులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్, యోగ చేసేవారికి వసతులు, ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇస్కాన్ సంస్థ ఆధ్వర య్యంలో హరే రామ..హరే కృష్ణ ప్రవచనాల కేంద్రం, ఇలా ఈ ప్రాంతం లో ఎక్కడ లేని రీతిలో ప్రజలు భక్తుల కోసం అనేక ఏర్పాట్లు చేయాలని దేవస్థానం సేవా ట్రస్ట్ అధ్యక్షులు నారాయణస్వామి, ప్రతినిధులు

ఆవరణలో రంగుల విద్యుత్ దీపాలు

అనుకున్న సమ యంలోనే హను మాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం చేయాలని వారు భావిస్తున్నారు. కాగా ప్రతిష్ఠాపన ఇతర వాటి కోసం మరో 20 లక్షల రూపా యలు ఖర్చు వస్తుం దని అంచనా, కాగా ఇప్పటికే వాకింగ్ ట్రాక్, సుంద రమైన రంగు రంగుల విద్యుత్ దీపాల ఏర్పాటు, ఇతర ప్రాంతాల నుండి తెప్పించిన పచ్చికను ఏర్పాటు చేస్తున్నారు. హిందూపురం ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తెచ్చేలా శ్రీహనుమాన్ ఏకశిలా విగ్రహం ఏర్పాటు భారీ ప్రాజెక్ట్ కోసం తమ వంతు సహకారం అందించేందుకు భక్తులు ముందుకు రావాలని హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు పిలుపు నిస్తున్నారు.

వెంకటేష్, ప్రభాకర్, చౌడే ష్, ప్రియా గంగాధర్, నాగరాజు, నాగేంద్రప్ప, మునీంద్ర, గంగప్ప, వెంక టేష్, రామకృష్ణ, సురేష్, తదితరులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈ బృహత్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఇప్పటికే దాదాపు 58 లక్షలు ఖర్చు అయినట్లు ప్రతినిధులు తెలి పారు. విరాళాల రూపంలో దాదాపు 34 లక్షల రూపా యలను దాతలు అందించారు. విరాళాల కొరత వున్నప్పటికి

# అనంతపురంలో 24 మంది కళాకారులు 20 రకాల కళాకృతులను రూపొందించారు

**- స్పెయిన్ దేశస్తులయిన 24 మంది కళాకారులు స్థిరమైన జీవనశైలిని ప్రోత్సహించే లక్ష్యంతో వ్యర్థ వస్తువులను ఉపయోగించి కళలను సృష్టించారు**

**- పుట్‌బాల్ గ్రౌండు అంత విస్థీర్ణంలో వ్యర్థ పదార్థాలతో చేసిన రంగోలి ప్రధానంగా నిలిచింది**

అనంతపురం క్లాక్‌టవర్,నవంబర్ 10,ప్రభాతవార్త:

రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సహకారంతో స్పెయిన్‌లోని బాలేరిక్ దీవులకు చెందిన 24 మంది కళాకారులు వ్యర్థ వస్తువులను ఉపయోగించి సంస్థ కార్యాలయాలు మరియు పరిసరాలలో కళాకృతులను సృష్టించారు. స్థిరత్వం,పర్యావరణం దాని కోసం శ్రద్ధ వహించడం యేక్క ప్రాముఖ్యతను చూపించడం, అవగాహన కల్పించడమే దీని లక్ష్యం.20 కంటే ఎక్కువ మంది స్పెయిన్ కళాకారులు ఆర్డిటీలో ఏర్పాటు చేయబడిన వ్యర్థాల విభజన కేంద్రం నుండి వ్యర్థ పదార్థాలను సేకరించి వాటితో కళాకండాలను సృష్టించారు.అనంతరం బుక్కరాయసముద్రం,బత్తలపల్లి సహా వివిధ ప్రాంతాలలో కళాకారులు గోడలపై బొమ్మలు,చిత్రాలను గీయడం కళాకృతులను రూపొందించి అవగాహన కల్పించడం,కళాకృతులను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రజలతో కలసి చేశారు.సెయింట్ విసెంట్ డీ పాల్ ఇంగీషు గీడియం స్కూల్‌లోని పుట్‌బాల్ గ్రౌండ్‌లో వ్యర్థ పదార్థాలను ఉపయోగించి ఒక అద్భుత కళాఖండాన్ని తయారు చేశారు.

# జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**- ఏపికి జగనే కావాలి - చంద్రబాబుపై ప్రజలకు నమ్మకం లేదు - విప్ కాపు**

గుమ్మఘట్ట, నవంబర్ 10 ప్రభాతవార్త

చంద్రబాబుపై ప్రజలకు నమ్మకం లేదు అని ప్రభుత్వ విప్ కాపు రామచం ద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గుమ్మఘట్ట మండల కేంద్రంలోని మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొని జగనన్నకు మద్దతుగా ఉండాలని కోరారు. ఇంటింటికీ ప్రతి గడపకు తిరిగి సంక్షేమానికి అభివృద్ధికి ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించాలని ప్రజలకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆదాయం కోల్పోయినప్పటికీ నయాపైసా లంచం లేకుండా పేద ప్రజలకు అందించారని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను టిడిపికి అనుకూలంగా ఉన్న వారి కి, తొత్తులుగా పని చేసిన వారికి, అందించిన నీచ చరిత్ర టిడిపిది అన్నారు. గత ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి వాటిని విస్మరించిన చంద్రబాబుపై ప్రజలకు నమ్మకం లేదన్నారు. చంద్రబాబును నమ్మి ఓట్లు వేసే కాలం చెల్లిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి భవాని, జడ్పిటిసి సభ్యులు పిఎస్ మహేష్, మండల కన్వీనర్ గౌని కాంతారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధ వరెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఇల్లూరి శ్రీని వాసులు, కాంట్రాక్టు ఆర్టి కాంతారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయ ణరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, గోన బావి ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచు చిత్రలేఖరప్ప, కెఎం రాజు, కాజా హుస్సేన్, రాఘవేంద్రరెడ్డి, అనంతరెడ్డి, తిమ్మప్ప, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విప్ కాపు

# 31 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించి వలసలు నివారించండి..!

**- రాబోవు వేసవిలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడండి - జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోండి - జిల్లా కలెక్టర్ బి.గౌతమిను విన్నవించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి**

ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త

జిల్లాలో 28 మండలాలనే ఇప్పటివరకు కరవు మండలాలుగా ప్రకటిం చారని బెలుగుప్ప, బొమ్మనహాల్, యల్లనూరు మండలాలను కరవు మం డలాల జాబితాలో చేర్చి 31 మండలాలను కరవు మండలాలుగా ప్రకటి ంచాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి కోరారు. జిల్లా కేంద్రం అనంత పురంలో శుక్రవారం ఆయన కలెక్టర్ బి.గౌతమిను కలిసి వివిధ సమస్యల పరిష్కా రానికి వినతిపత్రం అందించారు. వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ జిల్లా లో కరవు తీవ్రత అధికంగా ఉన్నందున వలసలను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డులు కల్గిన అందరికీ పనులు కల్పిం చడంతోపాటు పని దినాలను 150 రోజులకు పెంచాలన్నారు. 18 సంవత్స రాల వయసు నిండిన ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, కాలువలకు నీటి లభ్యత మరికొన్ని రోజులే ఉంటుంది కనుక తాగునీటి అవస రాల కోసం అన్ని చెరువులు, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తిగా నింపాల న్నారు. అవసరమైతే నీటి పంపింగ్‌కు అదనపు మోటార్లు ఏర్పాటు చేయాల న్నారు. తాగునీటి పథకాలలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న జల్ జీవన్ మిషన్ పథకం నత్తనడకన నడుస్తోందని గుత్తేదారులు వేగంగా పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవా లన్నారు. ఉరవకొండ, వజ్రక రూరు మండలాల్లో నివశి స్తున్న అటవీ భూ ముల సాగు హక్కులు కల్గిన గిరిజనులు, తండా వాసులు బ్యాంకులో క్రాప్ లోన్, అనుబంధ వ్యవహాయ లోన్ల కోసం దరఖాస్తు చేస్తే బ్యాంకు అధికా రులు రుణాలు మంజూరు చేయడం లేదని దీంతో గిరిజనులు, తండా వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వెంటనే రుణాలు మంజూరు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న హరిత సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులకు నెలవారీ వేతనాలు అందక గత కొంత కాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవి ంచినట్లు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి వివరించారు.

జిల్లా కలెక్టర్ బి.గౌతమికు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ వై.శివరామిరెడ్డి

02ATP27_02ATP27.qxd 10-11-2023 PM 10:42 Page 1



## భైరవానితిప్పలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రంలో ఎంపిపి

బ్రహ్మసముద్రం నవంబర్ 09 ప్రభాతవార్త,


కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

జగనన్నతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యం అందుకే రాష్ట్రానికి జగనే కావాలని ఎంపిపి కంభం చంద్ర శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని భైరవాని తిప్ప గ్రామంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అందించిన సంక్షేమఫలాల చార్ట్‌ను ప్రారంభించారు అనంతరం ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు అందిన సంక్షేమఫలాల బుక్‌లెట్‌ల ను ప్రజలకు అందించారు.ప్రభుత్వం పేదలకు అందించిన సంక్షేమఫలాలు ఏప్రభుత్వం అందించలేదని మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి తరువాత మహానేత కొడుకు అయినమన ప్రియతమనేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల పక్షాననిలిచి ప్రజల కష్టాలు తెలుసుకొని వారికి అవసరమైన సంక్షేఫలాలు నేరుగా ఇంటివద్దకే అందించిన ఘనత వైసీపి ప్రభుత్వదేనని ప్రజలకు వివరించారు.అనంతరం కన్వినర్ బసవరాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి నేరుగా వాలెంటీరుద్వారా సంక్షేమఫలాలు అందించిన వైసీపిని ప్రజలు అశీర్వదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ దాసానాయక్ సర్పంచ్ శెట్టిగారి మంజునాథ,మాజి ఎంపిటీసి లోకేష్,సచివాలయ సిబ్బంది,పలువురు వైసీపి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా యూనియన్ బ్యాంకు 105 ఆవిర్భావ దినోత్సవం

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

సీనియర్ ఖాతాదారులు చల్లా రాజశేఖర్‌చౌదరి సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా యూనియన్ బ్యాంకు 105 ఆవిర్భావ దినోత్సవం ఎల్లప్పుడూ ఖాతాదారుల సేవలో ఉండడం ఆనందం బ్యాంక్ మేనేజర్ లక్ష్మిప్రసాద్, సీనియర్ ఖాతాదారులు చల్లా రాజశేఖర్‌చౌదరి సన్మానం సీనియర్ సిటిజన్స్, ప్రత్యేక సేవలు అందించండి రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి స్థానిక కళ్యాణదుర్గం యూనియన్ బ్యాంకు మేనేజర్ లక్ష్మి ప్రసాద్, వారి సిబ్బంది ఆధ్వర్యంలో 105వ బ్యాంక్ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. తొలుత బ్యాంక్ ఫౌండర్స్ ఛాయాచిత్ర పటానికి పూలమాలలు వేసి, కేక్‌ను జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, బ్యాంక్ మేనేజర్, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి కత్తిరించారు. అనంతరం సభకు మేనేజర్ అధ్యక్షతన ఎల్లప్పుడూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించగలమని అన్నారు. చల్లా రాజశేఖర్ చౌదరి ప్రసంగిస్తుపెన్షనర్స్‌కి, సీనియర్ సిటిజన్స్, రైతులకు, మహిళకు సేవలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చ ల్లా కిషోర్ చౌదరి ప్రసంగిస్తు బ్యాంకుల ఏర్పాటుకు అప్పట్లో భోగరాజు పట్టాభి సీతారామయ్య, కార్పోరేషన్ బ్యాంకు, యూనియన్ బ్యాంకుల ఏర్పాటుకు తెలిపారు.

## వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం

శెట్టూరు, నవంబర్ 10 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న జెసిఎస్ కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు

రాష్ట్ర ప్రజలకు రానున్న రోజుల్లో కూడా మరింత మేలు జరగాలంటే రాష్ట్రనికి మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావాలని, మరోసారి ఎమ్మెల్యేగా ఉషాశ్రీ చరణ్ కావాలని వైకాపా నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచు తీన్మార్ తిమ్మరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఎంత మేలు చేశారో ప్రజలకు వివరంగా చెప్పడానికి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ముఖ్యంగా జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనలో దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. ఏపి జగన్న ఎంత అవసరమో తెలియచెప్పేందుకు వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ శివన్న యాదవ్, హరినాథ్‌రెడ్డి, పోస్టు రామకృష్ణ, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మికి జయంతి ఉత్సవాలు

బ్రహ్మసముద్రం నవంబర్ 10 ప్రభాతవార్త,

వాల్మికి జయంతి ఉత్సవాల దృశ్యం

మండలంలోని గోవిందయ్యదొడ్డిలోవాల్మికి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు వాల్మికి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసినఅనంతరం వాల్మికులు వాల్మికుల అంతాకలిసి వాల్మికి మహర్షి సంభరాలను ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం వాల్మికి చిత్రహటాన్ని గ్రామ వీధుల వెంట ఊరేగింపు నిర్వహించారు

## నూతన తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన వాణీశ్రీ

బ్రహ్మసముద్రం నవంబర్ 10 ప్రభాతవార్త,

భాధ్యతలు చేపడుతున్న తహశీల్దార్

నూతన తహశీల్దార్‌గా శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టిన వాణిశ్రీ ఇక్కడ విధులు నిర్వహిస్తున్న బాలకిషన్ అనంతపురం అర్బన్ తహశీల్దార్ బదిలీ చేయండంతో కళ్యాణదుర్గం ఆర్‌డీఓ కార్యలయంలో విధులు నిర్వహిస్తున్న వాణిశ్రీ బాధ్యతలు చేపట్టారు మండలంలోని భూమి,రీసర్వే ప్రక్రియను ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులోవుంటూ ప్రజల సమస్యలు తీరుస్తానని అన్నారు.

## టూటౌన్ సిఐగా రియాజ్

హిందూపురం, నవంబర్ 10 ప్రభాతవార్త

హిందూపురం టూటౌన్ సిఐగా కొన్ని రోజుల క్రితం బాధ్యతలు తీసుకున్న వలిబాష బదిలీ అయ్యారు. నూతన సిఐగా రియాజ్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## సంజీవరాయనపల్లిలో ఆలయ ప్రతిష్ఠ

హిందూపురం, నవంబర్ 10 ప్రభాతవార్త

పూజల్లో పాల్గొన్న కొండూరు వేణు

చిలమత్తూరు మండలం సంజీవరాయునిపల్లి గ్రామంలో గంగమ్మదేవి ఆలయ ప్రతిష్ఠ వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. వైసిపి సీనియర్ నాయకుడు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు వేణును మర్యాద పూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సానే ప్రభాకర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, రాఘవేంద్ర, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ సభకు బాలయ్య బస్సు వసతి

హిందూపురం, నవంబర్ 10 ప్రభాతవార్త

శ్రీనివాసరావుకు కరపత్రాలు అందిస్తున్న దృశ్యం

ఈ నెల 11 వతేదీ హైదరా బాద్‌లో ఎంఆర్ పిఎస్ వ్యవస్థా పక అధ్యక్షులు మందకృష్ణ మాదిక ఆధ్వ ర్యంలో ఏబిసిడి వర్గీకరణ కోసం జరుగుతున్న భారీ సభకు హిందూపురం నుండి వెళ్లే వారి కోసం స్థానిక ఎమ్యెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేకంగా ఒక బస్సు సౌకర్యం కల్పించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు శుక్రవారం వెళ్లి బాలయ్య రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందచేశారు.

**బిజెపి నాయకులు రూ.25 వేలు విరాళం :** ఎంఆర్‌పిఎస్ సభ కోసం బిజెపి నాయకులు చలపతి, రమేష్‌రెడ్డి, తదితరులు 25 వేల రూపాయలను విరాళంగా అందచేశారు.

## శాస్త్రీయ విజ్ఞానాన్ని విద్యార్థుల దశనుండే తెలుసుకోవాలి -ఎంపిడీఓ

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ

బ్రహ్మసముద్రం నవంబర్ 10 ప్రభాతవార్త, శాస్త్రీయ విజ్ఞానాన్ని విధ్యార్థులదశనుండే తెలుసుకోవాలి అని ఎంపిడీఓ దాసానాయక్ అన్నారు. మండలంలోని వేపులపర్తి జడ్‌పి హెచ్ పాఠశాలలో జన విగ్నా అవగా హన చకిముకి కార్యక్రమంలో ముఖ్య అథిదిగా హాజరైన ఎంపిడీఓ మాట్లాడుతూ ప్రతి విధ్యార్థి శాస్త్రీయ విజ్ఞానంలో ముందుకు పోవాలంటే జన విగ్నాన వేదిక వారు న్విహించే ట్యాలెంటెడ్ పరిక్షల్లో పాల్గొని రాష్ట్రస్థాయి వరకు నిర్వహించే చెకుముకి కార్యక్రమంకు ఎంపిక లయ్యేలా పరిక్షలు రాయాలని అన్నారు.అనంతరం ప్రశ్నావత్రాలను అవిష్కరించారు.మండలస్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్తాయి పోటీలలో భాగంగా మండలంలోని అన్ని జడ్‌హెచ్‌యస్ పాఠశాలలో పరిక్షలు నిర్వహిస్తున్నట్టు అర్గనైజర్ చన్నమల్లప్ప తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు రోషన్,సురేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి -ఎంపిపి వెంకటరత్నమ్మ

లేపాక్షి, నవంబర్ 10 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎంపిపి వెంకటరత్నమ్మ

సమావేశానికి హాజరైన అధికారులు

మండలంలోని పంచాయతీ గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎంపిపి వెంకటరత్నమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా అధికారు లు మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మండలంలో ఐఎస్ఎల్ పథకం కింద మరుగు దొడ్లు నిర్మించుకు నేవారు వెంటనే దరఖాస్తు చేసుకో వాలని సూచించా రు. అదేవిధంగా మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఒకటే వుండడంతో కోడిపల్లి, పులమతి, మానేపల్లి, సిరివరం, మైదుగోళం పంచాయతీ గ్రామాల నుండి లేపాక్షికి వచ్చేందుకు రోగులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని పులమతి పంచాయతీలో మరో పిహెచ్‌సి ఏర్పాటుకు నాయకులు కృషి చేయాలని డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ వెంకటచిరంజీవిలు సూచించారు. అదేవిధంగా లేపాక్షి పిహెచ్‌సికి అదనంగా మరో డాక్టర్‌ను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి, లీలావతి, జెడ్‌పిటిసి బానాల శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ నరసింహనాయుడు, తహశీల్దార్ బాబు, ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆర్థిక స్థితి మెరుగుపడాలంటే జగన్ మళ్లీ రావాలి

చిలమత్తూరు, నవంబర్ 10 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎంపిపి పురుషోత్తంరెడ్డి

అనేక పథకాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితి మెరుగుపరిచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపిపి పురుషోత్తంరెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని చిలమత్తూరు సచివాలయం-1 వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రజలకు అందచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ నరేష్‌క్రిష్ణ, వైసిపి మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచు సంధ్య, ఎంపిటిసి కవిత భర్త హరి, వైసిపి యువనాయకులు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పిద్దాం...వలసలు అరికడదాం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పవిత్ర ,సమావేశంలో తెదేపా ఎంపీటీసీల వాగ్వాదాం ,సమావేశంకు హాజరైన ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు

డి.హిరేహాళ్ నవంబరు 10 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు కల్పించి వలసలు అరికడుదామని ఎంపీపీ పవిత్ర పిలుపు నిచ్చారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన మండల సాదారణ సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈనేపథ్యంలో ఎంపీపీ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజలచేత ఎంపిక కాబడిన ప్రజా ప్రతినిధులు, ప్రజలకోసం పనిచేస్తున్న ఉద్యోగులు సమన్వయంతో బాధ్యతగా వ్యవహరించివ గ్రామాల్లోని ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్ళ కుండ నివారిద్దామని తెలిపారు. ఉపాధి పథకం ద్వారా ఉద్యోగులకు, సిబ్బందికి మనమందరం చేయూతనిచ్చి గ్రామాల్లో వివిధరకాల పనులుగుర్తించి వ్యవసాయ కూలలకు ఉపాధి కల్పిస్తే వలసలు ఆగిపోతాయని ఆమె చెప్పారు. ఈ సందర్భ:గా ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంటు రవి మాట్లాడుతూ ఉపధి పథకంలో 154రకాలపనులు ఎంపికచేసి కూలీల కు ఉపాధి పనులు కల్పించే అవకాశం ఉందిన సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరికృష్ణనాయక్ మాట్లాడుతూ రూ.41 కోట్లతో డి.హిరేహాళ్ మండలంలోని ఎనిమిది గ్రామాల్లో శ్రీరామరెడ్డి తాగునీటి పథకం ద్వారా ప్రజలకు తాగునీరు అందించి సమస్యను పర్కిరించనున్నట్లు చెప్పారు. మండల పరిధిలోని 16 పంచాయతీల పరిధిలో రూ.43 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణంకు నిధులు మంజూరైనట్లు పిఆర్ ఏఈ లక్ష్మినారాయణ సభ్యులకు తెలిపారు.

### సభలో వాగ్వాదం

తెదేపా ఎంపీటీసీలు గంగాధర, మొండి మల్లి కార్జున, ఎంపీపీ సలహాదారుడు వన్నూరుస్వామి, సర్పంచులు మల్లికార్జున, శ్రీనివాసులురెడ్డి లు మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో కాసేపు సమావేశంలో గందరగోళం నెలకొంది. ఈ సభ్యులు వారి స్థాయిని విస్మరించి ముఖ్య మంత్రి, మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రి తదితరులపై విమర్శలుచేస్తూ ఒకరిపై ఒకరు చాలేంజ్‌లు విసురుకున్నారు. వివాదం తారాస్థాకి చేరుకున్న సమయంలో ఎంపీపీ సలహాదారుడు తెదేపా ప్రభుత్వంలో జరగిన అభివృద్ధి, వైకాపాలో జరిగిన అభివృద్ధిపై నివేదికలతో చర్చకు సిద్ధమా అని సవాలు విసరంతో ఎంపీడీఓ కల్పించుకుని సభ్యులను, ఎంపీపీ సలహాదారు లకు సర్దిచెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పంటనష్ట పరిహారం మండలానికి రూ.11 కోట్లు మంజూరు చేయనుందని ప్రజా ప్రతినిధులు వారి పరిధిలోని రైతుల ఈ క్రాప్ బుక్కింగ్ నివేదికలు చూసుకోవాలని వ్యవసాయాధికారి కిషోర్‌కుమార్‌డ్డి సభలో తెలిపారు. ఈ విషయంపై ఏ పంటకు హెక్టారు ఎంత పరిహారం వస్తుందన్న సమగ్ర సమాచారం సభకు తెలుపాలని తెదేపా ఎంపీటీసీలు వ్యవసాయాధికారిని ప్రశ్నించారు. హెక్టారుకు వేరుసెనగకు, పత్తి పంటకు రూ.15 వేలు, పప్పుదినుసుల పంటలకు హెక్టారుకు రూ. 6 వేలు, వంట నూనె పంటలకు హెక్టారాకు రూ. 12 వేలు వంతున పరిహారం ప్రభుత్వం ప్రకటించిందని వ్యవసాయాధికారి తెలిపారు.

దీంతో ఈ మొత్తం సరిపడదని రైతుకు పెట్టుబడి కూడా అందదని చెర్లోపల్లి ఎంపీటీసీ వ్యవసాయాధికారి దృష్టకి తీసుకు పోవడంతో అందుకు వైకాపా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం చోటుచేసుకుంది. తహశిల్దారు ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలల్లో మండల రైతులకు పరిష్కరించిన రెవెన్యూ సమస్యలను, కల్పించిన సదుపాయాలు వివరిస్తూ 20 సంవత్సరాలు రైతు ఆధీనంలో ఉన్న అసైన్డ్ భూములు, ప్రభుత్వ పకా 2 ఇళ్ళు యజమానులు రిజిస్టర్ చేసుకోవచ్చని వాటిని వారు క్రయ, విక్రయాలు జరుపుకోవచ్చని సభలో వివరించారు. సభ్యులు కానివారు సమావేశంకు హాజరు కావడంవల్ల పలువురు సభ్యులు తమ సమస్యలను, వారిని ఎన్నుకున్న ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పన విషయాలను సభలో చర్చించలేక పోతున్నట్లు పలువురు సభ్యులు తమ అభిప్రాయాన్ని సభా ప్రాంగణం వెలపల వెక్తం చేశారు. పదవులు భార్యలవి అధికారం భర్తలది ఇతర కుటుంబ సభ్యులదని మరికొందరు సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తూ సభ్యులు కానివారిన సమావేశంలో పాల్గొనకుండా చూడడంలో సంబందిత అధికారులు విఫల మవుతున్నారని పలువురు సభ్యులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచిలు పాల్గొన్నారు.

## ఏపికి జగనే ఎందుకు కావాలంటే

-వివరించిన వైసిపి ఇన్‌చార్జ్ దీపికవేణు

పథకాలను వివరిస్తున్న ఇన్‌చార్జ్ దీపికావేణు

హిందూపురం టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మరోసారి జగనన్న ఎందుకు కావాలంటే, అనే అంశంపై ప్రజలకు నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ దీపికవేణు వివరించారు. మండలంలోని బాలంపల్లిలో వైసిపి మండల కన్వీనర్ రాము ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఆమె హాజరయ్యారు. బాలంపల్లి పంచాయతీలో డిబిటి కింద 13.75 కోట్లు ప్రభుత్వం వెచ్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకురాలు మధుమతిరెడ్డి, జెసిఎస్ జిల్లా కన్వీనర్ మారుతిరెడ్డి, స్థానిక సర్పంచు జయలక్ష్మి, ఎంపిపి రత్నమ్మ, గిరి, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**4వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష :** మున్సిపల్ పరిధిలోని 4వవార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దశరథరామయ్య కాలనీలో అర్బన్ హెల్త్ సెంటర్‌లో జరిగింది. పట్టణ కన్వీనర్ సిపిసి సాదిక్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్ శివకుమార్, ఆసిఫ్, మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం

కంబదూరు,నవంబర్ 10,ప్రభాతవార్త:

కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

మండల కేంద్రంలోని సచివాలయం-2 పరిధిలో ఏపి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని శుక్రవారం వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లలో ప్రతి ఇంటికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా చేసిన మేలును ప్రజలకు వివరించారు.హామీల అమలులో సీఎం జగన్ నిబద్ధతగా పనిచేస్తున్నారని దీన్ని చూసి ఏర్వలేక చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం వారు సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డును అవిష్కరించి కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఆడ్మినిస్ట్రేషన్ ఆధికారి ఆంజనేయులు,పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర,స్థానిక నాయకులు రాష్ట్ర జానపద నృత్య కళాకారుల ఆకాడమి డైరెక్టర్ బాబు రెడ్డి,సచివాలయ మండల కన్వీనర్ గంగాధర,కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామ్ మోహన్,వైసిపి జిల్లా ఎగ్జికూటివ్ మెంబర్ నీలి శంకరప్ప,సచివాలయ కన్వీనర్ రామస్వామి,రామాంజనేయులు,ఎంపిటిసి మల్లేష్,ఆలయ ధర్మకర్త వెంకటేష్‌లు,కమిటీ చైర్మన్ లింగమూర్తి, మల్లికార్జున, శివప్రసాద్, క్రాంతి, చెన్నకేశవులు, ఈడిగ మారుతి,సచివాలయ సిబ్బంది,సెక్రటరీ అనురాధ, వెల్ఫేర్ అసిస్టెంట్ శివలింగప్ప,డిజిటల్ అసిస్టేంట్ విశ్వనాథ్,అగ్రికల్చర్ అసిస్టేంట్ సేవ్రా,మహిళా పోలీస్ సుబాషిణి,వాలంటీర్లు,వైసిపి మద్దతుదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి నిధులతో బ్రిడ్జి ఏర్పాటుకు భూమిపూజ

చిలమత్తూరు, నవంబర్ 10 ప్రభాతవార్త

లాలేపల్లి గ్రామం నుండి 44వ జాతీయ రహదారికి వెళ్లే దారిలో అడ్డుగా వున్న కుషావతి నదిపై బ్రిడ్జి నిర్మాణానికి 1.18 కోట్ల ఎంపి నిధులను మంజూరు చేసినట్లు పిఆర్ ఎఇ జమల్‌బాష తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సీనియర్ నాయకులు నాగరాజుయాదవ్ భూమిపూజ చేసి బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం లాలేపల్లి నుండి 44వ జాతీయ రహదారికి లింకు రోడ్డు కోటి రూపాయల ఎంపి నిధులతో వేయడం జరిగిందని అయితే బ్రిడ్జి ఏర్పాటుతో సంపూర్ణం చేసేందుకు మరోసారి నిధులు మంజూరు చేశారన్నారు. ఈ మేరకు లాలేపల్లి గ్రామస్తులు ఎంపి గోరంట్ల మాధవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నలుగురు జూదరులు అరెస్ట్

– రూ.10,900 స్వాభీనం

చిలమత్తూరు, నవంబర్ 10 ప్రభాతవార్త

జూదరులను అదుపులోకి తీసుకున్న దృశ్యం

మండల కేంద్రం శివారులో జూదమాడుతున్న వారిని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి జూదమాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 10,900 రూపాయల నగదుస్వాధీనంచేసుకుని వారిపైకేసునమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## వై ఎపి నీడ్స్ జగన్ కార్యకమ్రం నిర్వహించిన వైకాపా నాయకులు

కొత్తచెరువు, నవంబర్ 10, ప్రభాతవార్త

సహపంక్తి భోజనం చేస్తున్న నాయకులు దృశ్యం

కొత్తచెరువు మేజర్ గ్రామ పంచాయతీలోని గ్రామ సచివాలయంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని స్థానిక వైసిపి నాయకులు నిర్వహించారు. గురువారం రాత్రి అక్కడే సహపంక్తిభోజనాలు చేసి అనంతరం రాత్రి అక్కడే నిద్రపోయారు. వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను స్థానికులతో కలసి చిర్చంచి జెండా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ వాలంటీర్లు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులుఈ కార్యక్రమం నిర్వహించారు.

వైకాపా జెండావిష్కరణ చేస్తున్న నాయకులు

వైకాపా నాయకులు రెడ్డప్పరెడ్డి, నాగరాజు, పాదయాత్ర వాల్మీకి శంకర్, జిల్లా వక్ఫ్‌బోర్డు ఉపాధ్యక్షుడు షాన్‌షేట్, ఉపసర్పంచ్‌యుగంధర్, ఎంపిటిసి ఆవుల అశోక్, ఎంపిటిసి రఫి, టౌన్ కన్వీనర్ భాస్కర్, పేయింటర్ కేశవ, కృష్ణమూర్తి, ప్రభావతి, వార్డుమెంబర్ జయ, సుబ్బారావు, చంద్రాయుడు, శ్రీనివాసులు, జయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నాసా కాంటెస్ట్‌కు నారాయణ స్కూల్ విద్యార్థులు ఎంపిక

కొత్తచెరువు, నవంబర్ 10, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 23 మంది నాసా కాంటెస్ట్‌కు అర్హత సాధించినట్లు పాఠశాల ఎటిఎం రమేష్‌బాబు తెలిపారు. నారాయణ పాఠశాల విద్యార్థులు ఇందులో స్పేస్‌కాలనీ, స్పేస్ హోటల్, స్పేస్ మైనింగ్ ప్రాజెక్టులు ప్రదర్శించబోతున్నట్లు తెలియజేశారు. అలాగే నాసా ఆర్ట్ కాంటెస్ట్‌పై కూడా విద్యార్థులు అర్హత సాధించారు. ఇందులో అర్హత సాధించిన విద్యార్థులను అభినందించి ఆ విద్యార్థులకు నాసా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ ప

## సంక్షేమం అభివృద్ధి వైకాపాతోనే సాధ్యం - సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

వైకాపా జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సంక్షేమ పథకాలను వివరిస్తున్న హరిత

శింగనమల, నవంబర్ 10 ప్రభాతవార్త

పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే సీఎంగా జగనే కొనసాగాలని సంక్షేమం, అభివృద్ధి వైఎస్ఆర్‌సిపితోనే సాధ్యమని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లోలూరు గ్రామంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ సిహెచ్ హరిత, ఎంపిపి యోగేశ్వరి, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు బలపనూరు అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలీయం వద్ద వైకాపా జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. టిడిపి హయాంలో ఎవరైనా చనిపోతే తప్పా కొత్త పింఛన్లు మంజూరు అయ్యేవి కావని, టిడిపి మేనిఫెస్టోలో చెప్పిన 610 హామీల్లో 10 కూడా నెరవేర్చలేదన్నారు. వైకాపా ఇచ్చిన హామీల్లో 90 శాతం నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. అనంతరం సంక్షేమ లబ్ధి వివరాలతో కూడిన బోర్డును జగనే ఎందుకు కావాలో చెప్పే బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రంలో పేదల జీవితాల్లో వెలుగులు నిండాలంటే మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవస్యకత ఉందన్నారు. సచివాయాల ఏర్పాటు ద్వారా 4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి జగన్‌మో హన్‌రెడ్డి యువతకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, తరిమెల భాస్కర్‌రెడ్డి లోలూరు గ్రామ సర్పంచు ఎంపిటిసి మొర్రాజీ, జెసిఎస్ కన్వీనర్ వెంకటరమణ, చెన్నకేశవులు, ఉల్లికల్లు పరందామ రెడ్డి, వెంకటరామిరెడ్డి, గురుగుంట్ల వెంకటేష్, నాగవర్ధన్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, భాస్కర్‌రెడ్డి గురుగుంట్ల సర్పంచు వెంకట రాముడు, ఎల్. రాజు, లక్ష్మినారా యణరెడ్డి, మల్లికార్జునరెడ్డి, కొండయ్య, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం - జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి

పార్టీ నేతలతో కలిసి నిధ్రిస్తున్న జెసిఎస్ కన్వీనర్

అనంతపురం సిటీ, నవంబర్ 10 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పాలనను ప్రజల్లోకి తీసుకెళ్దామని జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయితీలోని నాగిరెడ్డిపల్లిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, క్లస్టర్ 5 కన్వీనర్ హుస్సేన్‌తో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి ముఖ్య నేతలతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో అవినీతి రహితంగా పారదర్శకంగా అర్హత ప్రామాణికంగా ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే నన్నారు. అర్బన్ నియోజక వర్గంలో సైతం ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి నియోజకవర్గంలోనే తొలిసారిగా అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తున్నారన్నారు. అర్బన్‌కు ఢీటుగా నాలు గు పంచాయితీలలో కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతులు కల్పిస్తున్న ఘనత వెంకటరామిరెడ్డికే దక్కుతోందన్నారు. ప్రజలకు మేలు చేస్తూ అభివృద్ధికి కూడా పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డికి మరోమారు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి వరలక్ష్మి, ఎంపిటిసిలు హజీవలి, నాగేంద్ర, ఆంజినేయులు, వైసీపీ నేతలు ఉమ్మడి జగన్‌మోహన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, మల్లె వేణుగోపాల్, మధన్‌మోహన్‌రెడ్డి, పుల్లారెడ్డి, రంగయ్య, పెద్దిరెడ్డి, జాఫర్, చెన్నారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా కాషాయికరణ వ్యతిరేకించండి

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం, నవంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ నగర్ బాలోత్సవ కమిటీ శుక్రవారం 49వ డివిజన్ శ్రీనగర్‌లో ఈ నెల 15వ తేదిన విజయవాడలో జరుగు అసమానతలు లేని రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిల్లలు ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పిల్లలు శాస్త్రీయమైన విద్య కావాలని, మూఢ నమ్మకాలు ప్రోత్సహించే విద్య మాకు వద్దని నినదించారు. విద్యా కాషాయికరణను స్కూళ్లలో బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెడుతోందని దీనికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ బహిరంగ సభలో తీర్మాణం చేయాలని పిల్లల కోరారు.

## మునిస్వామి కుటుంబానికి అండగా ఉంటాం
### - తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

శింగనమల, నవంబర్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త బంగారు మునిస్వామి గురువారం తన ఇంటి వద్ద కిందపడి ఆకస్మిత్తుగా మరణించాడు. విషయం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మునిస్వామి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సంద ర్భంగా ఆయన దహన సంస్కార ఖర్చులకు గాను 10వేలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఆకర్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

శింగనమల, నవంబర్ 10 ప్రభాతవార్త

మండలంలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన వి.రాముకుమార్తె వి.అనుష వివాహానికి శుక్రవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాల వివాహానికి ఆర్థిక సాయం అందించడం సంతోషకరమని వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15 నుంచి 26 మవరకు జనజాతీయ గౌరవ దివాస్ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

జన జాతీయ గౌరవ దివాస్ వేడుకలను ఈ నెల 15 నుంచి 26వ తేది వరకు ఘనంగా నిర్వహించాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖాదికారి విశాఖపట్నం నుంచి ఒక ప్రకటన ద్వారా ఆదేశించారు. ఆదేశాల ప్రకారం జన జాతీయ గౌరవ దివస్ వేడుకలు షెడ్యూల్ ప్రకారం గిరిజన సంక్షేమ శాఖ వారి అధ్వర్యంలో జరపడం జరుగుతుందన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బలిజలకు అనంత సీటు ఇవ్వాలి
### - రహమత్ ఫంక్షన్ హాల్‌లో పార్టీలకతీతంగా బలిజ కులస్తుల ముక్య నేతల ఆత్మీయ కలయికలో డిమాండ్

మాట్లాడుతున్న బలిజ కులస్తులు

ఐక్యతను చాటుతున్న వివిధ పార్టీలకు చెందిన బలిజ కులస్తులు

అనంతపురం, నవంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

వచ్చే శాసనసభ ఎన్నికల్లో అనంతపురం అసెంబ్లీ సీట్‌ను బలిజలకే కేటాయించాలని ప్రధాన ర ఆజకీయ పార్టీలను డిమాండ్ చేయాలని, వచ్చే ఎన్నికల్లో బలిజలందరూ ఐక్యంగా అభ్యర్థిని గెలపించాలని సమావేశంలో పలువురు బలిజ కులస్తుల నాయకులు విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరంలోని రహమత్ ఫంక్షన్ హాలులో బలిజ నాయకులందరూ పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం రాబోవు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఈ సారి కచ్చితంగా బలిజలకు అసెంబ్లీ స్థానాన్ని కేటాయించేలా అన్ని పార్టీలపై ఒత్తిడి తేవాలని అంతేకాకుండా బలిజల ఓట్లు అత్యధికంగా ఉన్న అసెంబ్లీలన్నింటిలోనూ మా బలిజ కులస్తులకే టికెట్లు ఇవ్వాలని ఉద్దేశ్యంతో నగరంలోని బలిజ సోదరులందరూ కూడా పార్టీలకు అతీతంగా తెలుగుదేశం, జనసేన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, బిజెపిలలో ముఖ్య నాయకులు హాజరయ్యారు. నగరంలో ఉన్న బలిజలు అందర్నీ కూడా ఒక తాటిపైకి తేవాలన్న ఉద్దేశ్యంతో కాయగూరల లక్ష్మిపతి, రాయల్ మురళీ, చలపతి తదితర బలిజ సంఘాల నాయకులు గల్లాహర్ష, లలిత్‌కుమార్, అల్లాడి రామచంద్రయ్య, మహాలక్ష్మి శ్రీనివాస్, భవాని రవికుమార్, లలిత్‌కుమార్, బళ్లారి వెంకట్రాముడు, ఆకుల ముని శంకరయ్య, పూలశెట్టి చలపతి, వెన్నెల కృష్ణ, పగడాల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మహా లక్ష్మి శ్రీ నివాస్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా బలిజలకు కచ్చితంగా రెండు అసెంబ్లీ స్థానాలు ఇ వ్వాలని, గతంలో 2009, 2012 ఎన్నికల్లో బలిజలకు టికెట్టు ఇచ్చారు. గెలిచేటప్పుడు బలిజలకు టికెట్లు ఇవ్వలేదు కావున ఈ సారి కచ్చితంగా 2024 ఎన్నికల్లో బలిజ కులస్తులకు తప్పకుండా అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవాని రవికుమార్ మాట్లాడుతూ.. ఈ సారి ఎన్నికల్లో కచ్చితంగా బలిజ కులస్తులకు టికెట్లు ఇవ్వాలని అన్ని పార్టీ నాయకులను గట్టిగా కోరారు. రాయల్ మురళీ మాట్లాడుతూ.. ఎన్నికల్లో బలిజలకు సముచిత స్థానం కల్పిస్తూ కచ్చితంగా అనంత అర్బన్ సీటు బలిజలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. పూలశెట్టి చలపతి మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో కూడా 60 మంది బలిజ కులస్తులు ఉన్నారని అందుకు అనంత అసెంబ్లీని బలిజ కులస్తులందరూ ఏకతాటిపైకి వచ్చి బలిజలకు కేటాయించేలా పార్టీలను డిమాండ్ చేయాలని తెలియ జేశారు.

## ఘనంగా దీపావళి సంబరాలు

దీపావళి సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

నగరంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న ఏటిపి ఎయిట్‌లో ముందస్తు దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రామనికి శ్రీ చైతన్య పాఠశాలల ఏజిఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దీపావళి గురించి అనేక విషయాలను విద్యార్థులకు తెలియజేశాడు. దీపావళి అంటే దీపోత్సవం ఆరోజు దీపలక్ష్మి తన కిరణాలతో అమావాస్య చీకట్లను పాలద్రోలి జగత్తును తేజవంతం చేస్తుంది. ఆ వేళ సర్వసుభాలు సంపదలు ప్రసాదించే లక్ష్మిదేవి పూజించడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం అని తెలియజేస్తూ అలాగే దీపావళి చుట్టూ అనేక కథలు ఉ నానయి. శ్రీ కృష్ణుడు సత్యభామ సహకారంతో నరకాసురుని వధించడం క్రమంగా ప్రజల ఆనందంతో మర్నాడు దీపావళి సంబరం చేసుకుంటారని ఒక కథ అని అనేక విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నేత్రావతి, డీన్ అరుణ్ కిరణ్ సి.బ్యాచ్ ఇన్‌చార్జ్ గంగాధర్, కోఆర్డినేటర్ తిరుమలేశ్వర్, ప్రైమరీ ఇన్‌చార్జ్ దేవకృప ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ రషీదా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనంతలో టిడిపి ప్రొఫిషనల్ విభాగం జోనల్ సమావేశం

అనంతపురం, నవంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం పార్టీ ప్రొఫిషనల్ విభాగం జోనల్ సమావేశాన్ని శనివారం మధ్యాహ్నం అనంతపురంలో నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, బికె.పార్థసారధి పేర్కొన్నారు. రాయలసీమ పరిధిలోని అనంతపురం, హిందూపురం, కర్నూలు, నంద్యాల, కడప పార్లమెంట్ నియోజకవర్గాల ప్రతినిధులు ఇందులో పాల్గొంటారని ఒక ప్రకటనలో తెలిపారు. నగర శివార్లలోని ఎంవైఆర్ కళ్యాణ మండపంలో శని వారం మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం ప్రారంభమ వుతుం దన్నారు. ఐటి ప్రొఫెషనల్స్, డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు వ్యాపార స్తులు, కాంట్రాక్టర్లు, రైతులు, కార్మికులతోపాటు మహిళా ప్రతినిధులు పాల్గొం టారన్నారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడి పాలన ఎంత అవస రమో సమావేశంలో చర్చిస్తారని చెప్పారు. జగన్ సాగిస్తున్న అరాచక పాలన కు చరమగీతం పాడి, తెలుగుదేశ ంపార్టీని తిరిగి అధికారంలోకి తీసుకు రావడానికి ప్రతి ఒక్కరి కృషి ఉండాలని వారు అభిప్రాయ పడ్డారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి
### - ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఎస్.రమణయ్య, ఇ.కుళ్లాయిస్వామి

పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో 10వ తరగతి పరీక్ష ఫీజును ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు రమణ య్య, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. నిత్యం కరువు కాటకాలకు నిలయంగా ఉన్న అనంతపురం జిల్లాలో ఫీజుల దోపిడినే కాకుండా కార్పోరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు పరీక్ష ఫీజులో కూడా విద్యార్థుల నుంచి దోపిడి చేయడం బాధాకరమన్నారు. నిర్దేశించిన ఫీజుకన్నా అధిక మొత్తంలో వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖను వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర సహాయ కార్యదర్శి మంజు, నాయకులు విశ్వఆనంద్ శశి రాంబాబు కార్తిక్ ఈశ్వనాథ్, మహేష్ రాజేష్ ప్రసన్న ఆనంద్, మహేష్ హరికృష్ణ, ధను తదితరులు పాల్గొనా న్నారు.

## లీగల్ మెట్రాలసీ అధికారులు ఆకస్మిక తనిఖీలు 4 కేసులు నమోదు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త : అనంతపురం, బుక్కరాయ సముద్రం మండలంలోని ఎరువుల దుకాణాలపై, చౌకధర దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తక్కువ తూకం ఉన్న ఎరువుల బస్తాల కంపెనీలపై 2 కేసులు, అధిక ధరలపై 1 కేసు అలాగే చౌకధర దుకాణంలో బియ్యం తక్కువ తూకం ఇస్తున్నందుకు 1 కేసు మ ఒత్తం 4 కేసులు నమోదు చేయడం జరిగిందని లీగల్ మెట్రాలసీ అధికారులు తెలిపారు.

## ఆంధ్రా టీమ్ కోచింగ్ క్యాంపు అనంతపురంలో ప్రారంభం
### - కె.మధు ఆచారి,ఏడిసిఏ సెక్రటరీ

ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులు

అనంతపురం క్లాక్‌టవర్,నవంబర్ 10,ప్రభాతవార్త: అనంతపురం ఆర్డిటీ గ్రౌండ్ నందు ఆంధ్రా అండర్-19 పురుషుల (మల్టీ డే) కోచింగ్ ప్రారంభమైంది.నవంబర్ 10 నుండి 14 వరకు అనంతపురం స్పోర్ట్స్ ఆకాడమీ, అనంతపురంలో వారి సన్నాహక శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.ఆంధ్రా అండర్-19 మెన్ టీమ్ హెడ్ కోచ్ పి.మధుసూధన్‌రెడ్డి వారి మొదటి నెట్ సెషన్‌ను అందరు ఆటగాళ్లు సెషన్‌లను నివేదించారు.క్యాంప్‌లో బ్యాటర్లు,బౌలర్లు మరియు ఫీల్డర్‌లకు ప్రత్యేక సెషన్‌లు ఉన్నాయి.కె.మధు ఆచారి సెక్రటరీ ఏడిసిఏ ఆంధ్రా మొదటి సెషన్‌కు హాజరయ్యారు.శిబిరంలో మరింత మద్దతు కోసం హెడ్ కోచ్‌తో చర్చించారు.ఆంధ్రా జట్టు మొదటి రోజు వారి నెట్ సెషన్‌లు మరియు శిక్షణా సెషన్‌లను కలిగి ఉంది.పి.మధుసూధన్ రెడ్డి(ప్రధాన కోచ్),ఇండ్ల భాస్కర్,డిఆర్ శ్రీనివాస్(అసిస్టెంట్ కోచ్),పివి బాపిరాజు (ఫీల్డింగ్ కోచ్), ఎ.యంజాజ్ అహమ్మద్(ఎస్ అండ్ సి),మేఘనాథ్ (వీడియో అనలిస్ట్),వి.సిద్ధార్థ ప్రయాగ వంటి ఆంధ్రా టీమ్ సపోర్టింగ్ స్టాఫ్ (ఫీజియో),పి.బంగారు రాజు(మేనేజర్) బృందం వెంట ఉన్నారు.ఆంధ్రా టీమ్‌కు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు.

## రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యరక్షణకే ...జగనన్న సురక్ష
### వైద్య సిబ్బందిపై చిందులు వేసిన కార్యదర్శి - పంచాయితీ కార్యదర్శి వ్యహరశైలిపై జెడ్పిటిసి అగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలను ఓట్లు అడిగేది మేము,అధికారి కాదు - అధికారి అధికారిలా ఉండాలి,రాజకీయ నాయకుడులాకాదు

జగనన్న ఆరోగ్య సురక్షలో మహిళాలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఇంటీ వద్దకు పోయి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

అనంతపురం రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రజలందరి ఆరోగ్యరక్షణకే జగనన్న సురక్ష అని ప్రజాప్రతినిధులు తెలిపారు. శుక్రవారం అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్‌లో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. ఆరోగ్య సురక్షలో పంచాయితీ కార్య దర్శి వైద్య సిబ్బందిపై చిందులు వేయడంతో వైద్య సిబ్బంది కార్యదర్శిపై తిరుగుబాటు చేశారు.కార్యదర్శి వ్యహరశైలిపై జెడ్పిటిసి చంద్రకుమార్ అగ్రహం వ్యక్తం చేసి అధికారి అధికారిలా ఉండాలి తప్ప ఒక రాజకీయ నాయకుడులాకాదు ఎన్నికల సమయంలో ప్రజల వద్దకు పోయి ఓట్లు అడిగిదేది మేము అధికారులు కాదు కావున ఎవరి పరిధీలో వారు పని చేసుకోవాలని హెచ్చరించారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ .జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తోంది.ఇందులో భాగంగా ఇప్పకే ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక చర్యలు చేపట్టారు.తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా కనీవినీ ఎరుగనీరీతిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మండల వ్యాప్తంగా ప్రతి ఇంటికీ వైద్య సిబ్బంది సందర్శించి బీపి,షుగర్,లాంటీ పరీక్షలు చేస్తూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందివడం జరుగుతుండడంతో ప్రజల నుంచి విశేష స్పందన వస్తు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యంపై ఇంత శ్రద్ధ వహించ లేదని జగనన్నకు రుణపడి ఉంటామంటూ హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులు 1019 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారి అందరికి తగిన మందులు ప్రజలకు అందజేయడం జరిగిందని మండల వైద్యాధికారి మనోజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,జెడ్పిటిసి చంద్రకుమార్, ఎంపిటిసి గౌస్, తోగట కార్పోరేషన్ డైరెక్టర్ పూజారి ప్రభావతి రామ్మోహన్, సచివాలయ కన్వీనర్లు ఉట్టీ బాలకృష్ణ, రామాంజినేయులు, ఎంపిడిఓ వై.పుల్లయ్య, వి ఆర్ఓ రమేష్, డాక్టర్లు,ఏఎన్ఎం మంజుల, ఆశా వర్కర్లు లక్ష్మి,తులసీ, ఆశా బీ,ఐసిడిఎస్ సిబ్బంది,ఆశావర్కర్లు, ఏఎం ఎన్‌లు,సచివాలయ ఉద్యోగు లు,వలంటర్లీ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం....అభివృద్ధి...వైఎస్సాఆర్‌సిపి జెండాతోనే సాధ్యం
### పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే సిఎంగా జగనే కొనసాగాలి. వై ఏపి నీడ్స్ జగన్‌లో రూరల్ మండల వైఎస్ఆర్‌సిపి ప్రజాప్రతినిధులు

ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

అనంతపురం రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త:

రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు వైఎస్సాఆర్‌సిపి జెండాతోనే సాధ్యమని రూరల్ మండల ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.శుక్రవారం అనంత రూరల్ మండలం పాపంపేటలో వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నాయకులు నిర్వహించి వైఎస్సాఆర్‌సిపి జెండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా 4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి జగన్‌మోహన్‌రెడ్డి యువతకు అండగా నిలిచారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి తన విశ్వసనీయత ఏమిటో జగన్‌మోహన్‌రెడ్డి చూపారన్నారు.కుల,మత,పార్టీలు చూడకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభు త్వానిదేన్నారు. గతంలో టిడిపి పాల నలో చంద్రబాబు నాయుడు చేసి న మోసాలు మాత్రమే మనకు సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య, మండల కన్వీనర్లు రాధ మ్మ ధనుంజయ యాదవ్, గొవిం దరెడ్డి, కార్మిక విభాగం జిల్లా ఉపా ధ్యక్షులు బండి పవన్ కుమార్, డిలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు బాలనాగిరెడ్డి,మాజీ కన్వీనర్ గోపా లిరెడ్డి, ఎంపిటిసి సందీప్ యాద వ్,గ్రామ కన్వీనర్ మాధన్న యాదవ్, భాస్కర్‌రెడ్డి,వైకాపా నాయకు లు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బలిజలకు జిల్లాలో రెండు అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

అభివాదం చేస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో అనంతపురం ఉమ్మడి జిల్లాలో బలిజలకు రెండు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని బలిజ సంఘం నాయకులు తీర్మా నించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని స్థానిక రహమత్ ఫంక్షన్ హాల్‌లో రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షులు పామురాయి వెంకటేష్ అధ్యక్షతన బలిజల ముఖ్య నేతల ఆత్మీయ కలయిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అనంతపురం నగరంలోని ముఖ్య బలిజ నాయకులు పెద్ద ఎత్తున హాజర య్యారు. రాబోవు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఈసారి ఖచ్చితంగా బలిజలకు అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని తీర్మానించారు. ఇందుకోసం పార్టీలకు అతీతంగా తెలుగుదేశం, జనసేన, వైసిపి, కాంగ్రెస్, బిజెపి పార్టీల ముఖ్యనాయకులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బలిజలకు ఖచ్చితంగా రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని, గతంలో 2009, 2012 ఎన్నికల్లో బలిజలకు టిక్కెట్లు కేటాయించినప్పటికి సదరు పార్టీ నాయకుల సహకారం లేకుండా చేశారని ఈ సారి 2024 ఎన్నికల్లో బలిజలకు అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని టికెట్ లభించిన వ్యక్తి కి బలిజలు సహకరించాలని కోరారు. జనవరి, ఫిబ్రవరిలో 50 వేల మందితో ఒక సభ ఏర్పాటు చేయాలని, 63 మండలాలు, 14 నియోజ కవర్గాలు తిరిగి జిల్లాలో వున్న బలిజ కులస్తులు అందరిని ఏకతాటికిపైకి తెచ్చి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బలిజలకు స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కూరగాయల లక్ష్మీపతి, మహాలక్ష్మి శ్రీనివాస్, వెంకట రాముడు, భవాని కుమార్, రాయల్ మురళీ మోహన్, గల్లా హర్ష, లలిత్‌కుమార్, అల్లాడి రామచంద్రయ్య, వేణు గోపాల్, మురళీ కృష్ణ, వాసగిరి నాగ్,

## రొద్దం మండల పరిధిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాల ప్రారంభం

### - వై ఏపి నీడ్జ్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నారాయణ

రొద ం, నవంబర్ 10 ప్రభాతవార్త

గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసేలా ప్రజల సైకర్యార్థం జగనన్న ప్రభుత్వం రొద్దం మండల పరిధిలో నూతనంగా నిర్మించిన రొద్దం1, రొద్దం2, రొద్దం3 గ్రామ సచివా లయాలను శుక్రవారం ఎమ్మెల్యే శంకర్ నారాయణ ప్రారంభించారు. అనంతరం రొద్దం-1 గ్రామ సచి వాలయం పరిధిలో అందించిన సంక్షేమ పథకాల బోర్డును ఏర్పాటు చేసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ/వార్డు వాలెంటీర్లతో కలిసి సంక్షేమం, మేనిఫెస్టో హామీలు, రాష్ట్ర అభివృద్ధి గణాంకాలతో కూడిన బ్రౌచర్‌తో ప్రతి గడపకూ వెళ్లి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి సీఎం అయ్యాక ప్రజలకు చేసిన మంచిని వివరించడంతో పాటు గత ప్రభుత్వం హామీలు ఇచ్చి ఎలా మోసం చేశారో వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతి నిధులు యం.పిపి చంద్రశేఖర్, స్థానిక సర్పంచు రూప, స్వచ్ఛ ఆంధ్ర స్టేట్ డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, పెనుకొండ మార్కెట్ యార్డు చైర్మన్ కలిపి శ్రీని వాసులు, కన్వీనర్ బోయ తిమ్మయ్య, జెట్టి మారుతిరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, యన్.నారాయణరెడ్డి, ఆర్ఏ. రవి శేఖర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు, లక్ష్మినారాయణరెడ్డి, కెపి.శ్రీనివాసులు, ముఖ్య నాయకులు జెసిఎస్ కన్వీనర్లు, సర్పంచులు, యంపిటిసిలు వాలెంటీర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకర్ నారాయణ అధికారులు ప్రజా ప్రతినిధులు

రైతు భరోసా భవనాన్ని ప్రారంభిస్తున్న రొద్దం సర్పంచు రూప, ఎమ్మెల్యే శంకర్ నారాయణ

## పేదల జీవితాల్లో వెలుగులు నిండాలంటే సీఎంగా జగన్ కొనసాగాలి

### - వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, నవంబర్ 10 ప్రభాతవార్త

ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగాలని కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుల్ల రెండవ సచివాలయ పరిధిలోని వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మె ల్యే పాల్గొ నా ్న రు. మొదటగా సచివాలయం వద్ద జెండాను ఆవిష్కరించి డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం అక్కడే లబ్దిదారు లతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి పారదర్శకంగా వేగంగా జరుగుతున్నాయని, మరింత వేగంగా కొనసాగించాలంటే జగన్‌మోహన్‌రెడ్డి తోనే సాధ్య మన్నారు. సంక్షేమ పట్టిని చూస్తే సచివాలయ పరిధిలో వాళ్ల కుటుం బాలలో దాదాపు 99 శాతం పైగా ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన కుటుంబాలే ఉండటం గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలో గడిచిన నాలుగు న్నర సంవత్సరాల కాలంలో 2.30 లక్షల కోట్లకు పైగా ఎటువంటి వివక్షత చూప కుండా కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రభు త్వం లబ్దిదారులకు డిబిటి ద్వారా నేరుగా వారి ఖాతాల్లో జమా చేసిం దన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ఒక వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను రెండు కళ్లగా భావించి జగనన్న ప్రజల ఆదాయాన్ని పెంచి జీవన ప్రమాణాలు మెరుగు పర్చార న్నారు. జగన న్న చేపట్టిన ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఇంటినీ సందర్శించి ఆ ఇంటికి జగనన్న ప్రభుత్వంలో ఏమి లబ్ది పొందాలన్నది వివరించాలన్నది వైకాపా వారికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పరికి నజి మున్నీసా సాధిక్, కౌన్సిలర్లు ఇస్మాయిల్, రంగారెడ్డి, జీలాన్, వైసీపీ నాయకులు ప్రణీత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీ హరిబాబు, జెవిఎస్ కన్వీనర్ వెంకటనారాయణరెడ్డి, కార్య కర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగన్ నాలుగున్నరేళ్ళ పాలనలో సంక్షేమ విప్లవం తీసుకొచ్చారు..!

### - అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

### - కొనకొండ్ల గ్రామంలో 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన నాలుగున్నరేళ్ళ పాలనలో రాష్ట్రంలో సంక్షేమ విప్లవం తీసుకొచ్చారని అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని సచివాలయం-3 పరిధిలో శుక్రవారం రెండవరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లిన ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలు ప్రజలతో స్థానిక సమస్యలపై ఆరా తీసి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించే బ్రోచర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉండీ ఇప్పటి వరకు సంక్షేమ పథకాల లబ్ది పొందనివారు ఉంటే స్థానిక సచివాలయంలో సంప్రదించాలన్నారు. రాష్ట్రంలో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హులకు అందుతున్నాయన్నారు.

ఎక్కడా ఒక్క రూపాయి అవినీ తికి తావు లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాలకే జమ చేస్తున్న ఏకైక ప్రభు త్వం వైసీపీ ప్రభుత్వ మన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనీల్‌కు మార్, ఎంపీడీఓ విజయ లలిత, ఎంపీపీ రమావత్ దేవిబాయి, వైస్ ఎంపీపీ సుం కమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, వజ్రకరూరు సర్పంచ్ మోనలిసా, సీనియర్ నాయకులు ప్రసాద్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, నాయకులు వీరప్ప, వెంకటరెడ్డి, సుధీర్‌రెడ్డి, ఉస్మాన్, బాబు, అమర్నాథ్, కొనకొండ్ల గ్రామానికి చెందిన నాయకులు, ఉరవకొండ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరిం చే బ్రోచర్లు అందిస్తున్న ఎంపీ, మాజీ ఎమ్మెల్యే

స్థానికులతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎంపీ, మాజీ ఎమ్మెల్యే

## ఎపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంఎల్ఎ

తనకల్లు, నవంబర్ 10 ప్రభాతవార్త

తనకల్లు-1 సచివాలయం పరిధి నందు ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి.వి.సిద్దారెడ్డి పాల్గొని మొదట సచివాలయం నందు ఏర్పాటు చేసిన సంక్షేమ పథకం యొక్క డిస్ప్లేబోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం యొక్క లక్ష్యాన్ని వంద శాతం అధిగమించాలన్నారు.

సంక్షమము, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి జగనన్న రాష్ట్రం లో అనేక కార్యక్ర మాలు చేపట్టి రా ష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్నారన్నారు. జగనన్న చేపట్టిన ప్రతికార్యక్రమం కూడా ప్రజల్లోకి తీసుకిళ్లాలని ప్రతి ఇంటిని సందరి ్శంచి ఆ ఇంటికి జగనన్న ప్రభుత్వంలో ఏమి లబ్ది చేకూరి నదో వివరించాలని, ప్రభుత్వం నుండి అందజేస్తున్న కరపత్రాలను కుటుంబ సభ్యులకు అందజేసి వారి మద్దతును స్వీకరించాలన్నారు. రాబోయే ఎన్నిక ల్లో ఇంతపెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని అందుకు సంబంధించి ప్రతి కార్యకర్త నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు.

డిస్ప్లే బోర్డును ఆవిష్కరించిన ఎంఎల్ఎ పి.వి.సిద్దారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

## ముఖ్య మంత్రి జగన్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### - మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

అమరాపురం,నవంబర్ 10,ప్రభాతవార్త: మండల కేంద్రమైన అమరాపురం నందు జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే డాక్టరన తిప్పేస్వామి,ఒక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ నళినిలు పార్టీ జండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమం నందు మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, మండల జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి,జడ్పిటిసి స్వారక్క నరసింహ మూర్తి,ఎంపిపి ఈరన్న,వైస్ ఎంపిపిలు కృష్ణమూర్తి,రంజిత్ కుమార్,ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్,ఎంపిటిసి నాగభూషణ,పిఎసిఎస్ అధ్యక్షులు చిక్కన్న,డైరెక్టర్ వీరకేతరాయ,స్థానిక నాయకులు ప్రసాద్,వీర లింగప్ప,డీలర్ మంజు,జేకే మూర్తి,నారాయణ,సిద్దప్ప,తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణం నందు ఏర్పాటు చేసిన ఈ రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం పై స్థానిక వాలంటీర్లులకు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మో హన్‌రెడ్డి రాష్ట్రంలో అనేక సం క్షేమ పథకాలను తీసుకువ చ్చి ప్రతి కుటుంబానికి చేయు తని చ్చారని పేర్కొన్నారు. కావున ఈ రాష్ట్రానికి జగన్ మోహ న్‌రెడ్డి ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు రాష్ట్రంలో జగనన అందిస్తున్న పథకాలను వివరించా లని ఆయన తెలియ జేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ మునిస్వామి,ఈఓ భాస్కర్, ఈఓ ఆర్‌డి నాగముణి సమక్షంలో డిస్ప్లే బోర్డులను ఆవిష్కరించి ప్రతి కుటుంబానికి జగనన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు.

జెండా ఆవిస్కరణ దృశ్యం

## సబ్సిడీ స్ప్రేయర్‌లను రైతులు సద్వినియోగం చేసుకోండి

బుక్కరాయసముద్రం నవంబర్ 10 ప్రభాతవార్త

సబ్సిడీస్ప్రేయర్‌లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సలహా మండలి సమావేశంలో వ్యవసాయ సలహా మండలి అధ్య క్షులు పెద్దకొండయ్య,ఎంపీపీ సునీత అన్నారు.శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ మండలి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం పెద్దకొండయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగ ఎంపీపీ సునీత మాట్లడుతూ ఉద్యానశాఖలో రైతులకు 50శాతం సబ్సిడీతో హోండా కంపెనీ థ్రెవాన్ స్ప్రేయర్‌లను సప్లై చేస్తున్నారని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు పెద్దకొండయ్య మాట్లడుతూ మండలంలో తీవ్ర వర్షభావ పరిస్థితులు ఉన్నందువలన రైతులు ఆరు తడి పంటలను సాగుచేసు కోవాలన్నారు. తక్కువ వ్యవదిలో చేతికి వచ్చే చిరుధాన్యాలను సాగుచేసుకోవా లన్నారు. పసు సంవర్ధక శాఖ ఎడి రత్నకుమార్ మాట్లడుతూ 4నుండి 8 నెలల ఆడ పెయ్య దూడలకు బ్రుసెల్లోసిస్ వ్యాధి కారకాలు వస్తు ంన్నందువలన ఉచితంగా ఈ నెల 10 వతేది నుండి 30వరకు టీకాలు వేయుచున్నామని తెలియ జేశారు. ఉద్యానశాఖ అదికారి శైలజ మాట్ల డుతూ రైతులు పొలములలో ఫార్మ్పాండ్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాటికి ప్రభుత్వం నుండి సబ్సిడీ అందజేస్తామన్నారు.ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయశాఖ అదికారి శ్యామ్‌సుం దర్‌రెడ్డి, బోయకొట్టాల నాగరాజు, నారాయణస్వామి,తహశీల్దార్ ఆఫీసు ప్రతినిధి మస్తాన్,ఆదర్శ రైతులు ఏఇఒ జ్ఞానజ్యోతి,రైతుభరోసా కేంద్ర ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

స్ప్రేయర్‌లను పంపిణీచేస్తున్న ఎంపీపీ సునీత

## కరువు సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వ వైఫల్యం

### - మూకట్లలో గంజి తాగి నిరసన తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

కూడేరు, నవంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ సహాయక చర్యలను చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ అన్నారు. శుక్రవారం కూడేరు లోని సచివాలయం ముందు మూకట్లలో గంజి తాగి నిరసన తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది వర్షాలు లేక పంటలు పూర్తిగా ఎండిపోయాయి అన్నారు. దీని వల్ల రైతులకు లక్షలాది రూపాయల పంట నష్టం జరిగిందన్నారు. జిల్లాలో 31 మండలాల్లో పూర్తిగా కరువు ఏర్పడిందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఖరీఫ్, రబీ సీజన్‌లో రైతులు సాగుచేసిన వేరుశనగ, పప్పు శనగ, కంది, పత్తి తదితర పంటలు పూర్తిగా దిగుబడిన కోల్పోయారన్నారు. మరోపక్క హెచ్ఎల్‌సి, హంద్రీనీవా, జిబిసి కాలువ కింద దాదాపు 40 వేల ఎకరాలలో పంటల సాగు చేసిన రైతులకు పంట పూర్తి అయ్యే వరకు నీరు వస్తాయా లేదా అన్న అనుమానాల్లో రైతులు ఉన్నారని అన్నారు. వరుస కరువుల వల్ల అప్పులు పెరిగిపోయి కుటుంబ పోషణ కూడా భారమై అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. గ్రామా ల్లో పశువులకు కూడా పశు గ్రాసం దొరకని పరిస్థితి ఏర్పడిం దన్నారు. అనేక గ్రామాల్లో తాగునీరు కూడా లేక ఇబ్బందులు ఎదుర్కొనుచు న్నారన్నారు. భారత కమ్యునిస్టు పార్టీ ఆం ధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14, 15వ తేదీలలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అప్పటికి కూడా ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర కార్యదర్శి రామ కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్‌కు పిలుపునిస్తోందన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.గోపాల్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి కురుగుంట మనోహర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోయ గోపాల్, సిపిఐ మం డల కార్యదర్శి నారాయణమ్మ, వ్యవసాయ కార్మి క సంఘం తాలూకా కార్య దర్శి మల రాయుడు, నాయకులు ఖాసీం ముత్యాలన్న తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను జయప్రదం చేయండి

బుక్కరాయసముద్రం నవంబర్ 10 ప్రభాతవార్త

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఈ నెల 14,15 తేదీల్లో సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టే ధర్నా కార్యక్రమంను విజయవంతం చేయాలని సిపిఐ మండల కమిటి పిలుపునిస్తు కరువు పరిస్థితుల పై శుక్రవారం దండు వారుపల్లి గ్రామ సచివాలం కార్యదర్శికి సిపిఐ నాయకులు జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి,నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి, బుక్క రాయ సముద్రం మండల కార్యదర్శి మర్రిస్వామి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ జిల్లాలో తీవ్రకరువు పరిస్థి తులు ఏర్పడినాయి గత 50 సంవత్సరాల్లో లేని కరువు ఈ సంవత్సరం వచ్చింది.వర్షాలు రాకపోవడంతో లక్షలాది ఎకరాల్లో పంటలు వేయ లేదు. వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయినాయి,దీనివల్ల లక్షలాది రూపాయల పంట నష్టం జరిగింది జిల్లాలో 31 మండలాల్లో పూర్తిగా కరువు ఏర్పడిన ది.మరొప్రక్క హెచ్ఎల్‌సి కెనాల్‌కు నీరురాకపోవడంతో ఆయకట్టు కింద వేసిన పంటలు బీళ్ళుగా మారిపోయి నాయి.హంద్రీనీవా నుండి నీళ్ళు వచ్చేపరిస్థితులు లేవు,ఎం దుకం టే అన్ని ప్రాజెక్టుల్లో నీరులేక ఎండి పోయినాయన్నారు. మరొప్రక్క కరెంటు కోతలు అధికమ వడం వల్ల బోరుబా వుల క్రింద వేసిన పంటలు కూడ ఎండిపోయినాయి. రైతులు లక్షలాది రూ పాయలు అప్పులు చేసి పంటలు సాగుచేసినారు ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం పై ఒత్తిడితీసుకరావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ధర్నా కార్యమ్రానికి రైతులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రామక్రిష్ణ, రాజు కుళ్ళాయప్ప రైతులు తదితిరులు పాల్గొన్నారు.

సచివాలయం కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

## నూతన సబ్‌స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

గాండ్లపెంట,నవంబర్ 10,ప్రభాతవార్త: గాండ్లపెంట మండలం మల్లమీదపల్లి నందు నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్‌ను కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి.వి.సిద్ధారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో నేడు రైతులకు అవసరమైన ఉపయోగకరమైన సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నామన్నారు.గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నన్ని రోజులు పూర్తిగా కరువుతో ఎంత ఇబ్బంది పడినామో గుర్తు చేసుకున్నారు. లోవోల్టేజ్ సమస్యను అదిగమించడానికి,రైతాంగానికి అండగా ఉండడానికి నియోజకవర్గంలో సబ్ స్టేషన్ నిర్మాణాలను చేపట్టామన్నారు.అందులో భాగంగా నేడు మనం మనం రైతుల సహకారంతో మల్లమీదపల్లి నందు సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసుకొని ప్రారంభిం చుకుంటున్నామన్నారు.మంచి వ్యవసాయ భూమిని ఈ సభ్ స్టేషన్ నిర్మాణానికి సహకరించి స్థలాన్ని అందజేసిన ముబారక్‌ను ఎమ్మెల్యే అభినందించారు.ఈ సభ్ స్టేషన్ పరిధిలో గల రైతాంగమంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.త్వరిత గతిన సబ్ స్లేషన్‌ను నిర్మాణాన్ని పూర్తిచేసిన కాంట్రాక్టర్‌ను అభినందించారు.ఈ కార్యక్ర మంలో ఎంపిపిలు,జడ్పి టిసి లు, ఎలక్రికల్ ఎడి,డిఈ, ఏఈలు మరియు సిబ్బంది,వైస్ ఎంపిపిలు,కోఅప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు ,మండల కన్వీనర్లు, జెసిఎస్ ఇంచార్జ్‌లు, సర్పంచ్ లు, వివిధ శాఖల చైర్మన్‌లు, డైరెక్టర్లు,మాజీ ప్రజాప్రతిని ధులు,సోషియల్ మీడియా సోదరులు,పోలింగ్ బూత్ మేనేజర్లు,సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు,కన్వీనర్లు, సంబంధిత మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలం టీర్లు,వైసిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

## వైసిపి ప్రభుత్వానికి తరిమి కొట్టి టిడిపిని అధికారంలోకి తెద్దాం

### - నగరంలో 10, 46, 47, 48 డివిజన్‌లలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

అనంతపురం అర్బన్, నవంబర్ 10 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టి టిడిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెద్దామని అర్బన్ టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు నగరంలోని 10, 46, 47, 48 డివిజన్లతోపాటు తపోవనంలో బాబు షూరిటీ భవి ష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అర్బన్ టిడిపి నాయకులు దళవాయి వెంకటనారాయణ, ఈటె స్వామిదాస్, వన్నూర్, బోయ మూర్తి మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు టిడిపి తోనే భవిష్యత్తు ఉంటుందని, వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని, అధికారంలోకి రాగానే చేపట్టబోయే పథకాల గురించి ప్రజలకు వివరించారు. తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వార ందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేలు, ఆడబిడ్డ నిధి నుంచి 18ఏళ్లు నిండిన ప్రతి రస్తీకి నెలకు 1500, దీపం పేరుతో ప్రతి ఇంటికీ ఏడా దికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బ స్సు ప్రయాణం, 20 లక్షల మంది యువ తకు ఉపాధి, నిరుద్యోగులకు యువ గళం నిధి నుంచిన ఎలకు 3వేల నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా 20వేల ఆర్థిక సాయం, ఇంటింటికీ మంచి నీరు పథకం కింద ప్రతి ఇంటికీ రక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్, పేదలను సంపన్నులు చేయడా నికి ప్రత్యేక పథక రూపకల్పన గురించి ప్రజలకు వివరించారు. కార్యక్ర మంలో పరిశీలకులు సురేంద్ర, చిరోళ్ల రామాం జినేయులు, పోతుల లక్ష్మినర సింహులు, జేయం బాషా, టైలర్ శీనా, దళవాయి రమా దేవి, మహేశ్వరి, వంక దారి వెంకట కృష్ణ, పావురాల శేఖర్, దేవి, వెంకట లక్ష్మి, వరలక్ష్మి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలోని దృశ్యాలు

## అక్రమ నిల్వలపై విజిలెన్స్ అధికారుల దాడులు - 94.40 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

అనంతపురం, నవంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి

విజిలెన్స్ అండ్ ఎంఫోర్స్‌మెంట్ అధికారి ఎం.మునిరామయ్య ఆదేశాల మేరకు అనంతపురం జిల్లాలో పలు చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టా రు. అక్రమంగా నిల్వ ఉంచిన, తరలిస్తున్న 94.40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రెండు వాహనాలను సీజ్ చేశారు. తాడిపత్రి టౌన్‌లోని యల్లనూరు మెయిన్‌రోడ్డు, ఒక రేకుల షెడ్డు వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 32 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మహేంద్ర బొలెరోలో తరలిస్తుండగా పట్టుకున్నారు. డ్రైవర్ కటిక శివకుమార్, ఓబిలేసు, ఓబుల ంరెడ్డి లపై తాడిపత్రి పోలీసుసస్టేషన్‌లో క్రివమినల్ కేసు నమోదు చేశారు. తాడిపత్రిలోనే సజ్జలదిన్నె రోడడ్డులో తోట పక్కన ఉన్న రేకుల షెడడ్డు వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 36.40 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నాగార్జునపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కోరవండ్లపల్లి క్రాస్ వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న 26 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని వాహనంలో తరలిస్తుండగా అధికా రులు పట్టుకుని సీజ్ చేశారు. హంరినాథ్ంరెడ్డి, కదిరి నరేష్‌లపై గోరంట్ల పోలీసుస్టేష న్‌లో కేసు నమోదు చేశారు. ఈ తని ఖీలలో సిఐ ఫణీంద్రనా థ్‌రెడ్డి, ఎస్ఐ టి.రాజశేఖర్, ఎఇఇ ఎల్. రవీంద్రనాథ్, కె.రా జా, సిఎస్ డిటి తాడిపత్రి సోమశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేస్తున్న అధికారులు

## రైస్ టు గ్లోరీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

### - నేడు ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహణ

అనంతపురం అర్బన్, నవంబర్ 10 ప్రభాతవార్త

కరువు